# మహిళలు అ రంగాల్లో రాణించాలి





## మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం మంత్రి దామోదర్ రాజనర్సింహ

**అందోల్, మార్చి 8 సిరి న్యూస్**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ లోని మంత్రుల నివాసంలో ప్రైవేటు ఉద్యోగుల సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మహిళాభివృద్ధి, సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టబడి ఉందన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిలకు మంత్రి స్వీట్లు పంపిణీ చేశారు. శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మహిళావిభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంధం పుష్ప మన్యం కార్యదర్శి మంజుల, పార్వతి దేవి, సునీత మల్లెల, జయ శ్రీ , రాజలక్ష్మి , రాధిక, ఈశ్వరమ్మ ,సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు,సలహా దారులు సంగీ తపు రాజ లింగం, ప్రధాన కార్యదర్శి ఉప్పలరావు, శ్రీకాంత్,గ్యార శ్రీనివాస్, అశోక్ గౌడ్,అజయ్, కార్తిక్,గౌతం సింగ్ ,రవి కుమార్ పాల్గొన్నారు.

# సర్వేకల్ క్యాన్సర్ అవగాహన కోసం వాక్‌తాన్







**సంగారెడ్డి, మార్చి 8 సిరి న్యూస్**

సంగారెడ్డి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ర్యాలీలో టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎంఏ సంగారెడ్డి ఆధ్వర్యంలో సర్వేకల్ క్యాన్సర్ అవగాహన కోసం వాక్‌తాన్ నిర్వహించారు. సర్వేకల్ క్యాన్సర్ నివారణ , హెచ్పివి వ్యాక్సిన్ డ్రైవ్ గురించి అవగాహన పెంపొందించేందుకు ఐఎంఏ సంగారెడ్డి, సంగారెడ్డిడాక్టర్స్ క్లబ్ సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వాకాతాన్ స్థానిక ఐబి గెస్ట్ హౌస్ నుండి కలెక్టరేట్ వరకు జరిగిన ర్యాలీలో 100 మంది వైద్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మలా జగ్గారెడ్డి హాజరై మహిళలు ఆరోగ్య పరిరక్షణలో ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమో వివరించారు. ఈ సందర్భంగా ఐఎంఏ సంగారెడ్డిఅధ్యక్షులు, డా, కిరణ్ కుమార్ మాట్లాడుతూ, సర్వైకల్ క్యాన్సర్, నుండి రక్షణ పొందేందుకు, తదుపరి జాగ్రత్తలు, స్క్రీనింగ్ మరియు వ్యాక్సినేషన్, కీలకమైనవని చెప్పారు. ఎస్, ఆనంద్ జనరల్ సెక్రటరీ, డా, రాజు గౌడ్, ప్రెసిడెంట్ – ఎలెక్ట్ (2026) ఐఎంఏ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు తమ కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులుగా డా, సురేష్, డా, శ్రీధర్, డా, పరశురాం, డా, వెంకట్, డా, గాయత్రి, డా, షాకిరణ్ డా, లలిత డా, జ్యోతిర్మయి పాల్గొన్నారు.